క్లుప్తంగా

నేడు మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్‌ల ఎన్నిక

తిరుమలగిరి : తిరుమలగిరి మున్సిపల్ నూతన చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌ల ఎన్నికను శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించ నున్నట్లు తహసీల్దార్ సుధ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. చైర్‌పర్సన్, వైస్ చైర్‌పర్సన్ ఎన్నిక సూర్యాపేట ఆర్డీఓ సమక్షంలో మున్సిపల్ కార్యాలయంలో జరుగుతుందని తెలిపారు. మున్సిపాలిటీలోని కౌన్సిలర్లందరూ సమావేశానికి హాజరు కావాలని కోరారు.

మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనసూయ..!

తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లపై గత నెల 20న కౌన్సిలర్లు అవిశ్వాస తీర్మానం పెట్టారు. అవిశ్వాస తీర్మానం నెగ్గడంతో చైర్‌పర్సన్, వైస్ చైర్మన్‌లు పదవులు కోల్పోయారు. శనివారం నూతన చైర్మన్‌ను కౌన్సిలర్లు ఎన్నుకోనున్నారు. నూతన చైర్‌పర్సన్‌గా 8వ వార్డు కౌన్సిలర్ శాగంటి అనసూయరాములు ఎన్నిక కానున్నట్లు తెలుస్తోంది. వైస్ చైర్మన్‌గా 11వ వార్డు కౌన్సిలర్ వై.నరేష్, 1వ వార్డు కౌన్సిలర్ భాస్కర్ పోటీ పడుతున్నారు. శనివారం ఉదయం 11 గంటలకు ఎన్నిక జరుగనుండటంతో ప్రజలందరికీ ఉత్కంఠ నెలకొన్నది.

మృతురాలికి నివాళి



నర్సమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి

ఆత్మకూర్ (ఎస్) : మేడి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మేడి కృష్ణ మాతృమూర్తి నర్సమ్మ (70) కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం రాత్రి మృతిచెందింది. శుక్రవారం నర్సమ్మ మృతదేహానికి మాజీ మంత్రి, స్థానిక ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు సంకినేని వెంకటేశ్వర్‌రావు వేర్వేరుగా నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారాయణరెడ్డి, మర్ల చంద్రారెడ్డి, బీజేపీ మండల అధ్యక్షుడు పందిరి రాంరెడ్డి, మాజీ ఎంపీపీలు యాతాకుల పున్నమ్మ, కసగాని లక్ష్మి, మాజీ ఉపసర్పంచ్ బొడ్డు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

సరైన పత్రాలు లేని 14ఆటోలు సీజ్



ఆటోలను తనిఖీ చేస్తున్న పోలీసులు

సూర్యాపేట : సరైన పత్రాలు లేని 14ఆటోలను సీజ్ చేసి స్టేషన్‌కు తరలించినట్లు పోలీసులు తెలిపారు. శుక్రవారం ఎస్పీ రాహుల్ హెగ్డే ఆదేశాల మేరకు జిల్లాలోని మూడు జంక్షన్లలో ఆటోలకు సంబంధించి పత్యేక చెకింగ్ నిర్వహించారు. అదే విధంగా ఆటోలలో ఉన్న మ్యూజిక్ సిస్టంను తొలగించారు.

సమావేశాన్ని జయప్రదం చేయాలి

అర్వపల్లి : భువనగిరి బీఆర్‌ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌కు మద్దతుగా శనివారం ఉదయం 10గంటలకు ఫణిగిరిలోని ఆనంద్‌గార్డెన్‌లో జరిగే అసెంబ్లీ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ కోరారు. శుక్రవారం విలేకరులతో మాట్లాడారు. మాజీ ఎమ్మెల్యే కిషోర్‌కుమార్ అధ్యక్షతన జరిగే సమావేశానికి మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి హజరవుతారని చెప్పారు.

10న నియోజకవర్గస్థాయి సమావేశం

అర్వపల్లి : భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండీ.జహంగీర్ గెలుపు కోసం ఈ నెల 10వ తేదీన అర్వపల్లిలోని శ్రీరామ ఫంక్షన్‌హాల్‌లో సీపీఎం తుంగతుర్తి నియోజకవర్గ విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల కార్యదర్శి వజ్జె శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి పార్టీ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు.

స్వచ్ఛందంగా ఓటుహక్కు వినియోగించుకోవాలి

ఆత్మకూర్ (ఎస్) : ప్రతి ఒక్కరూ స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎస్ఐ వై.సైదులు గౌడ్ అన్నారు. శుక్రవారం మండలపరిధిలోని పాతర్లపహాడ్, ఇస్తాళపురం గ్రామాల్లో ఓటు హక్కు వినియోగంపై మండల పోలీస్ శాఖ ఆధ్వర్యంలో కేంద్రం బలగాలతో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఎన్నికల సమయంలో ఎవరూ హింసాత్మక ఘటనలకు పాల్పడవద్దన్నారు. కార్యక్రమంలో స్థానిక పోలీస్ సిబ్బందితో పాటు కేంద్ర బలగాలు పాల్గొన్నాయి.



కవాతు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది

బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి



భానుపురి : కొత్తబస్టాండ్ వద్ద జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న కలెక్టర్ వెంకటరావు, తదితరులు



పెన్‌పహాడ్ : గాజులమల్కాపురం గ్రామంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు



తుంగతుర్తిలో బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

భానుపురి : మాజీ ఉప ప్రధాని జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సూర్యాపేటలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి వివిధ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంతకుముందు జగ్జీవన్ రామ్ విగ్రహానికి కలెక్టర్ వెంకటరావు నివాళులర్పించారు. అలాగే తెలంగాణ బంజారా ఎంప్లాయిస్ సేవా సంఘం సూర్యాపేట శాఖ ఆధ్వర్యంలో నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు డి.మంగత్య నాయక్, ప్రధాన కార్యదర్శి అజయ్ నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ధారాసింగ్, కోశాధికారి బాలాజీ నాయక్, హుస్సేన్ నాయక్, రవీందర్ నాయక్ పాల్గొన్నారు.

సామాజిక న్యాయమే ఊపిరిగా..

సామాజిక న్యాయమే తన ఊపిరిగా జీవితాంతం దేశ అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు బాబూ జగ్జీవన్ రామ్ అని మాల మహానాడు తెలంగాణ రాష్ట్ర కమిటీ అధ్యక్షుడు తల్లమల్ల హసేన్ అన్నారు. శుక్రవారం జగ్జీవన్ రామ్ జయంతి సందర్భంగా సూర్యాపేటలోని ఆయన విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా అధ్యక్షుడు అఖిల్, వసంత సత్యనారాయణ పిశ్కె అశోక్, నామా వేణు పాల్గొన్నారు.

తిరుమలగిరి : మాజీ ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను తిరుమలగిరి మున్సిపాలిటీ, తహసీల్దార్, మండల పరిషత్ కార్యాలయాల్లో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మున్సిపల్ కార్యాలయంలో సిబ్బంది ఖదీర్, శ్రీనివాస్, సోమయ్య, శోభ, మహేష్, పరశురామ్ పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : మండల వ్యాప్తంగా మాజీ ఉప ప్రధాని జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండల పరిషత్ కార్యాలయంతోపాటు తహసీల్దార్ కార్యాలయం, పోలీస్ స్టేషన్, వివిధ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పించారు.

చివ్వెంల : సూర్యాపేట కోర్టు ప్రాంగణంలోని బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు నూకల సుదర్శన్ రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎంవీఎస్ వర ప్రసాద్, సీనియర్, జూనియర్‌న్యాయవాదులు పాల్గొన్నారు.

అర్వపల్లి : అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో శుక్రవారం బాబూ జగ్జీవన్‌రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డి.సందీప్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ సీహెచ్. నర్సింహరాజు, ఏపీఓ సీహెచ్.ఉపేందర్, ఈసీ నగేష్, సీఓలు సంతోష, నవీన్, సిబ్బంది ఉప్పలమ్మ, రాము, మంజుల పాల్గొన్నారు.

దేశం గర్వించదగ్గ నేత జగ్జీవన్‌రామ్

నూతనకల్ : దేశం గర్వించదగ్గ నేత జగ్జీవన్‌రామ్ అని ఎంపీపీ శశికళ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన జగ్జీవన్ రామ్ జయంతి వేడుకల్లో పాల్గొని ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడారు. బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడిన జగ్జీవన్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : భారత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని బచ్చలకూరి గోపి అన్నారు. శుక్రవారం మండల మండల పరిధిలోని గాజులమల్కాపురంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో బండి రామకృష్ణారెడ్డి, బెల్లం కొండ డాంగ్యే, బచ్చలకూరి శ్యాంకుమార్‌ప్రసాద్, గొబ్బి సోములు, వరకాల అంజయ్య, వీరస్వామి, బచ్చలకూరి సైదులు, రాంబాబు, జగన్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

జగ్జీవన్‌రామ్ ఆశయ సాధనకు కృషి చేయాలి

తుంగతుర్తి : ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, భారత ఉప ప్రధాని బాబూ జగ్జీవన్ రామ్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కాంగ్రెస్ నాయకులు ఓరుగంటి సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో బాబూ జగ్జీవన్ రామ్ జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెద్దబోయిన అజయ్‌కుమార్, ఉప్పుల రాంబాబు, కొండ రాజు, మస్తాన్, రమేష్ పాల్గొన్నారు.

నాగారం : బాబూ జగ్జీవన్‌రామ్ ఆశయసాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎంపీడీఓ జి.శోభారాణి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయంలో బాబు జగ్జీవన్ రామ్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీప ధార శ్రీనివాస్, ముత్తయ్య, సురేష్, రాధిక, హైమావతి తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న న్యాయవాదులు



తిరుమలగిరి మున్సిపల్ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న సిబ్బంది



అర్వపల్లిలోని ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీడీఓ సందీప్‌కుమార్



ఆత్మకూరు ఎంపీడీఓ కార్యాలయంలో నివాళులర్పిస్తున్న ఎంపీపీ సంజీవ



నాగారం ఎంపీడీఓ కార్యాలయంలో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ మణి



నూతనకల్‌లో జగ్జీవన్‌రామ్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎంపీపీ శశికళ

బహిరంగ సభను విజయవంతం చేయాలి

తిరుమలగిరి : కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం తుక్కుగూడలో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి సంకెపల్లి కొండల్‌రెడ్డి కోరారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో జరిగే జన జాతర భారీ బహిరంగ సభకు పార్టీ నాయకులు, కార్యకర్తలంతా హాజరు కావాలని కోరారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు వై.నరేష్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పాలకుర్తి రాజయ్య, పట్టణ శాఖ అధ్యక్షుడు పేరాల వీరేష్, ఎంపీటీసీ సభ్యులు జమ్మిలాల్, రాపాక సోమేష్, సుంకరి జనార్దన్, బత్తుల శ్రీను, రాము గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో శనివారం జరిగే జనజాతర బహిరంగ సభకు కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివెళ్లి విజయవంతం చేయాలని మాజీ జెడ్పీటీసీ కొరపిడత అవిలయ్య కోరారు. సభ విజయవంతానికై శుక్రవారం గ్రామంలో సన్నాహక సమావేశాన్ని నిర్వహించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిర్వహించబోయే మొదటి బహిరంగ సభ అని తెలిపారు. సభకు ప్రతి ఒక్కరూ తరలి వెళ్లాలని కోరారు. ఏఐసీసీ అధ్యక్షుడు ఖర్గే, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, సీఎం రేవంత్‌రెడ్డి హాజరవుతారని చెప్పారు.

సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలు



జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కేక్ కట్ చేస్తున్న సర్వోత్తమ్‌రెడ్డి

భానుపురి : మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తనయుడు, ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను సూర్యాపేట పట్టణంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బైరు శైలేందర్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కక్కిరేని శ్రీనివాస్, కొప్పుల వేణారెడ్డి పాల్గొన్నారు.

చివ్వెంల : ఏఐసీసీ సభ్యుడు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను శుక్రవారం మండల కేంద్రంతోపాటు మండల పరిధిలోని గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ధరావతు వీరన్న నాయక్, మాజీ జెడ్పీటీసీ చింతమళ్ల రమేష్, జంపాల అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్ (ఎస్) : ఏఐసీసీ మెంబర్ రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి జన్మదిన వేడుకలను మండల వ్యాప్తంగా కాంగ్రెస్‌పార్టీ శ్రేణులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో కందాల వెంకటరెడ్డి, శివ, శ్రీనివాస్ గౌడ్, పురుషోత్తం, పాండు నాయక్, పచ్చిపాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పలువురికి ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి : మండలపరిధిలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన పూసపల్లి వెంకన్న ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈ సందర్భంగా కర్విరాల గ్రామానికి చెందిన మృతుడి స్నేహితులు శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి రూ.23వేలు ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో వెలుగు వెంకన్న, బోనగిరి జనార్దన్, సురేష్, మహేష్, సందీప్, శ్రీకాంత్, వినయ్, విజయ్, లోకేష్, దిలీప్‌కుమార్ పాల్గొన్నారు.

అర్వపల్లి : కోడూరు గ్రామానికి చెందిన ఆశకార్యకర్త గంట యల్లమ్మ ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందింది. దీంతో మృతురాలి కుటుంబీకులకు తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్‌కుమార్ పంపించిన రూ.25వేల ఆర్థికసాయాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గుండగాని సోమేష్‌గౌడ్ శుక్రవారం అందజేశారు. కిషోర్ ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలను ఆదుకుంటున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో నిద్ర సంతు, దేశగాని లింగస్వామి, గంట యల్లయ్య, కలకోట్ల యల్లయ్య పాల్గొన్నారు.



తుంగతుర్తి : ఆర్థికసాయం చేస్తున్న దాతలు



అర్వపల్లి : మృతురాలి కుటుంబీకులకు..

గాలికుంటు నివారణ టీకాలు

అర్వపల్లి : పర్సాయపల్లితోపాటు ఆవాస గ్రామాల్లో శుక్రవారం ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 125 పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. రైతులు తప్పనిసరిగా పశువులకు టీకాలను వేయించాలని సూచించారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి అర్జున్, సిబ్బంది యాకయ్య, యాదగిరి, గోపాలమిత్రలు లింగయ్య, సురేందర్, అర్జున్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద మృతుల కుటుంబాలకు పరామర్శ



సూర్యాపేట టౌన్ : సరిత మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి



సూర్యాపేట టౌన్ : రామలింగారెడ్డిని పరామర్శిస్తున్న మాజీ మంత్రి ఆర్డీఆర్



సూర్యాపేట : రుక్కమ్మ మృతదేహానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి

సూర్యాపేటటౌన్ : రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన పీఆర్‌టీయూ టీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరెడ్డి రామలింగారెడ్డి సతీమణి, ఉపాధ్యాయురాలు చింతరెడ్డి సరిత అంత్యక్రియలను శుక్రవారం అశ్రునయనాల మధ్య నిర్వహించారు. పీఆర్‌టీయూ నాయకులతో పాటు ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, కుటుంబ సభ్యులు భారీగా తరలివచ్చి సరితకు శ్రద్ధాంజలి ఘటించారు. బాధిత కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. కార్యక్రమంలో పీఆర్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు పింగళి శ్రీపాల్‌రెడ్డి, ఎమ్మెల్సీ రఘోత్తమరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్, పీఆర్‌టీయూ నాయకులు చంద్రశేఖర్, తంగెళ్ల జితేందర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, కృపాకర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, సుధాకర్‌రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

జగదీష్‌రెడ్డి, దామోదర్‌రెడ్డి పరామర్శ..

ప్రభుత్వ ఉపాధ్యాయురాలు చింతరెడ్డి సరిత మృతి చెందడంతో మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీష్‌రెడ్డి, మాజీ మంత్రి దామోదర్‌రెడ్డిలు వేర్వేరుగా రామలింగారెడ్డిని పరామర్శించారు. సరిత భౌతిక కాయానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పరామర్శించిన వారిలో మార్కెట్ కమిటీ చైర్మన్ వేణారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ అన్నపూర్ణ, కక్కిరేణి శ్రీనివాస్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్ తదితరులు ఉన్నారు.

సూర్యాపేట : సూర్యాపేట జిల్లా కేంద్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన లక్ష్మీనాయక్ తండా సర్పంచ్ సూర్యనాయక్ సతీమణి లూనావత్ రుక్కమ్మ మృతదేహానికి శుక్రవారం మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్‌రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నివాళులర్పించిన వారిలో జెడ్పీ వైస్‌చైర్మన్ గోపగాని వెంకటనారాయణగౌడ్, నిమ్మల శ్రీనివాస్‌గౌడ్, జెడ్పీటీసీ జీడి భిక్షం పాల్గొన్నారు.

అశ్రునయనాల మధ్య చిన్నారి అంత్యక్రియలు

నాగారం : సూర్యాపేటలోని అంజనాపురి కాలనీ వద్ద ఆటో–లారీ ఢీకొన్న ఘటనలో మృతిచెందిన నాగారం మండలం పసునూర్ గ్రామానికి చెందిన గొలుసుల వేదాశ్విని(1) అంత్యక్రియలను శుక్రవారం పసునూర్‌లో నిర్వహించారు. రోడ్డు ప్రమాదంలో గాయపడిన గొలుసుల ఉప్పలయ్య భార్య గౌసులు సంధ్య, కుమారుడు గొలుసుల మోక్షిత్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా.. చిన్నారి మృతదేహానికి పసునూర్‌లో అంత్యక్రియలు జరిగాయి.

ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించాలి



నాగారం : కూలీలతో మాట్లాడుతున్న నాగయ్య



తిరుమలగిరి : బండ్లపల్లిలో ఉపాధి కూలీలకు అవగాహన కల్పిస్తున్న వైద్యసిబ్బంది



పెన్‌పహాడ్ : అనాజిపురంలో ఉపాధి కూలీలకు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు అందజేస్తున్న వైద్యాధికారులు

నాగారం : ఉపాధి హామీ కూలీల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కమిటీ సభ్యుడు పేర్ల నాగయ్య డిమాండ్ చేశారు. శుక్రవారం మండల పరిధిలోని పసునూర్ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను సందర్శించి, ఉపాధి హామీ కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఉపాధి హామీ కూలీలు అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. చాలా మందికి ఈ సంవత్సరం ఇంతవరకు బిల్లులు రాలేదని తెలిపారు. ఎండలో పనిచేస్తున్న కూలీలకు వడదెబ్బ తగలకుండా ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఇవ్వడం లేదని అన్నారు. ఉపాధి కూలీలకు పేమెంట్ స్లిప్పులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పని ప్రదేశాల్లో ఫస్ట్ ఎయిడ్ బాక్సులు అందుబాటులో లేవని, కూలీలకు మంచినీరు, నీడ కోసం టెంట్లు ఏర్పాటు చేయాలని కోరారు. ఉపాధి కూలి రోజుకు రూ.600ల చొప్పున చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వేర్పుల లక్ష్మయ్య, వేర్పుల పరశురాం, నరేష్, రమేష్, భిక్షమయ్య పాల్గొన్నారు.

తిరుమలగిరి : వేసవి కాలం కావడంతో గత కొద్ది రోజుల నుంచి ఉష్ణోగ్రతలు అధికంగా పెరుగుతున్నాయని, ప్రతి ఒక్కరూ వడదెబ్బకు గురి కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సీహెచ్ఓ బిచ్చునాయక్ కోరారు. శుక్రవారం బండ్లపల్లి, మాలిపురం గ్రామాల్లో ఉపాధి హామీ కూలీలకు వడదెబ్బ పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఉదయం 10 గంటల లోపు, సాయంత్రం 4 గంటల తరువాత పనికి వెళ్లాలని సూచించారు. అత్యవసరం అయితే మధ్యాహ్న సమయాల్లో గొడుగు, టోపి, తెల్లని కాటన్ దుస్తులు ధరించాలని అన్నారు. ఓఆర్‌ఎస్ ద్రావణం తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైద్యసిబ్బంది ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

ఓఆర్‌ఎస్ ప్యాకెట్ల పంపిణీ..

పెన్‌పహాడ్ : అనాజిపురం గ్రామంలో వైద్యాధికారి అనూష ఉపాధి కూలీలకు శుక్రవారం ఓఆర్‌ఎస్ ప్యాకెట్లను అందజేశారు. వేసవి దృష్ట్యా ఉపాధి కూలీలకు వడదెబ్బ తగలకుండా ఉండేందుకు తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. వడదెబ్బ తగలకుండా ఉండేందుకు కూలీలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎం.రమేష్, గోవర్ధనమ్మ, ఫీల్డ్ అసిస్టెంట్ నిర్మల, తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

చివ్వెంల : ఉండ్రుగొండలో శుక్రవారం గ్రామ సంఘ బంధం ఆధ్వర్యంలో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రానికి ధాన్యం తీసుకువచ్చి మద్దతు ధర పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం సభ్యులు సుశీల, లక్ష్మమ్మ, సరిత, ఉమ, భవాని, రైతులు నాగరాజు, రామకృష్ణ, యల్లయ్య, భిక్షం, యాదగిరి, వీరబాబు, సైదులు, ముత్తయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

అర్వపల్లి : జాజిరెడ్డిగూడెం మండలంలోని అడివెంల, రామన్నగూడెం గ్రామాల్లో నేడు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించనున్నట్లు ఏపీఎం వలిశెట్టి మల్లేష్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు.

రైతుల ప్రయోజనానికే కొనుగోలు కేంద్రాలు

అర్వపల్లి : రైతుల ప్రయోజనం కోసమే ప్రభుత్వం గ్రామగ్రామాన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తోందని సెర్ప్ ఏపీఎం వలిశెట్టి మల్లేష్ చెప్పారు. శుక్రవారం మండల పరిధిలోని కుంచమర్తి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సీసీలు నగేష్, పద్మ, ఏఈఓ సత్యం, సంఘ బంధం అధ్యక్షురాలు స్వరాజ్యం, వీఓఏ మన్నె సుజాత, అమీనుద్దీన్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



చివ్వెంల : ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న మహిళా సంఘం సభ్యులు



అర్వపల్లి : కుంచమర్తిలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఏపీఎం మల్లేష్

కల్యాణ మండపం నిర్మాణ పనులకు శంకుస్థాపన

నడిగూడెం : మండల కేంద్రంలోని శ్రీ కోదండ రామస్వామి ఆలయానికి అనుబంధంగా దాతల సహకారంతో చేపట్టిన శ్రీసీతారాముల కల్యాణ మండపం నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ బి.వెంకటరత్నం, కేవీఎస్ఎన్ గుప్తా, చెన్నూరు బాబు, మోహన్‌రావు, సూరిబాబు, అప్పారావు, శ్రీనివాస రావు, ఉపేందర్, పూజారి మురళీమోహన్‌శర్మ, ప్రధాన అర్చకులు వరదాచార్యులు పాల్గొన్నారు.

ఇఫ్తార్ విందు

మునగాల : మండల కేంద్రంలో ముస్లింలకు శుక్రవారం రాత్రి ప్రముఖ ఆర్ఎంపీ వైద్యుడు ఆంతోటి చంద్రమౌళి ఇఫ్తార్ విందు ఏర్పాటు చేశాడు. ప్రతియేటా తాను మతాలకతీతంగా ఇఫ్తార్‌విందు ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

కూరగాయల సాగుపై రైతులకు అవగాహన

చిలుకూరు : సహజసిద్ధ పద్ధతులతో కూరగాయల సాగు చేయవచ్చని సిరి ఫౌండేషన్ వ్యవస్థాపకుడు మొలుగూరి గోపయ్య తెలిపారు. శుక్రవారం నడిగూడెం మండలంలోని శీతలతండాలో కూరగాయలు సాగు చేస్తున్న రైతులకు ప్రకృతి వ్యవసాయంపై ఆయన అవగాహన కల్పించి మాట్లాడారు. ఎలాంటి రసాయన ఎరువులు ఉపయోగించకుండా భూసారం పెరగాలంటే పశువుల పెంట, ద్రవ జీవామృతం, ఘన జీవామృతం ఉపయోగించాలని సూచించారు. చీడ, పీడల నివారణకు అందుబాటులో లభించే ఆకులతో నీమాస్త్రం, వేపగింజల కషాయం, దశపత్ర కషాయం తదితర వాటిని ఉపయోగించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.